మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

## బాల్య వివాహాలను నిర్మూలించాలి



3లో..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 165 | గురువారం | 11 - 12 - 2025 | పేజీలు: 8 | వెల: 4




### ప్రస్తుత రక్షణ నెట్‌వర్క్‌తో

## ఏకీకరణకు సిద్ధం

- వైమానిక ముప్పులపై భారత రక్షణ సామర్థ్యానికి పెద్ద బలం
- విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైళ్లు, లోయిటరింగ్ మ్యూనిషన్లను అడ్డుకునే అత్యాధునిక స్వదేశీ వ్యవస్థ

మన గళం, న్యూఢిల్లీ : దిల్లీ మరియు నేషనల్ క్యాపిటల్ రీజియన్ ను శత్రుదేశాల వైమానిక ముప్పుల నుండి రక్షించేందుకు భారతదేశం త్వరలోనే స్వదేశీ ఎయిర్ డిఫెన్స్ ఆయుధ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. డ్రోన్ల నుంచి క్రూయిజ్ మిసైళ్ల వరకు విభిన్న రకాల శత్రు వాయు

2 లో..

### నిద్రిస్తున్న తల్లిదండ్రుల మధ్య నలిగి..

## శిశువు మృతి



- నిద్రలో కదలడంతో పసిబాలుడు నలిగిపోయిన దుర్ఘటన
- అమ్రోహా జిల్లాలో విషాదం - తల్లిదండ్రుల కన్నీరుమున్నీరూ
- నవజాత శిశువులను విడిగా పడుకోబెట్టాలని సూచనలు

మన గళం, లక్నో: నిద్రిస్తున్న తల్లిదండ్రుల మధ్య నెల రోజుల శిశువు నలిగిపోయాడు. దీంతో ఊపిరాడక ఆ పసి బాలుడు మరణించాడు. ఉదయం ఈ విషయం తెలుసుకుని తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గజ్రౌలాకు చెందిన 25 ఏళ్ల సద్దాం అబ్బాసి, అస్మా భార్యాభర్తలు. నవంబర్ 10న అస్మా బాబుకు జన్మనిచ్చింది. కాగా, డిసెంబర్ 6న శనివారం రాత్రి తొలి

2 లో..



### పార్లమెంటులో అమిత్ షా-రాహుల్

## మధ్య ఘర్షణ

- ఎన్నికల సంస్కరణల చర్చలో తీవ్ర వాగ్వాదం

మన గళం, న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బుధవారం లోక్‌సభ వేడెక్కింది. ఎన్నికల సంస్కరణల చర్చలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఓటర్ల జాబితాల్లో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయి చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేయగా, తన ప్రసంగాన్ని ఎవరూ నియంత్రించలేరని అమిత్ షా హెచ్చరించారు. అమిత్ షా మాట్లాడుతూ ఓటర్ల జాబితా నవీకరణ, అర్హత కలిగిన ఓటర్లను

2 లో..

### పార్టీ నాయకత్వం నుంచి

## వ్యక్తిగత శ్రద్ధ ప్రదర్శన



- అనారోగ్యంతో ఉన్న పార్టీ నేత జమలపూర్ణమ్మను పరామర్శించిన వైఎస్ జగన్
- విజయవాడలో ఆమె నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి
- ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

మన గళం, విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వయంగా ఆమెను పరామర్శించారు. కేదారేశ్వరపేటలోని ఆమె నివాసానికి వెళ్లిన జగన్, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఇటీవలి రోజులుగా జమలపూర్ణమ్మ చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసిన జగన్, ధైర్యం చెబుతూ

2 లో..




## ఆర్థిక ప్రగతిపై సమగ్ర సమీక్ష

- ☐ మూడు, నాలుగు త్రైమాసికాల లక్ష్యాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ☐ జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పర్సెప్షన్‌పై ప్రత్యేక దృష్టి
- ☐ సూపర్ సిక్స్ పథకాలు, పౌరసేవల అమలు పురోగతిపై సమీక్ష
- ☐ ప్రజా ఫిర్యాదుల త్వరిత పరిష్కారానికి హెచ్‌ఓడీలకు సీఎం సూచనలు

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో నేడు జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల ఆర్థిక ఫలితాలను సమీక్షించారు. ఆర్థిక పనితీరులో ఇప్పటికే నమోదైన పురోగతిని పరిశీలించిన సీఎం, మిగిలిన మూడవ, నాలుగో త్రైమాసికాల్లో మరింత వేగంతో లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. జీఎస్డీపీ వృద్ధి, కీలక పనితీరు సూచికలు , పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా డ్రివెన్ గవర్నెన్స్ వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని సీఎం పేర్కొన్నారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా పరిపాలన పద్ధతులు మలచుకోవడంతో పాటు పారదర్శకత, బాధ్యతాయుత విధానాలు అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, పౌరసేవలు, అభివృద్ధి కార్యక్రమాల

2 లో..




## ప్రమోషన్ల ఆనందం ప్రజల సేవల్లో కనిపించాలి



- పంచాయతీరాజ్ ఉద్యోగులతో మాటామంతిలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- నిష్పక్షపాతంగా, నిబద్ధతతో పని చేయాలని ఉద్యోగులకు సూచనలు

మన గళం, అమరావతి : పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ప్రమోషన్లు పొందిన ఉద్యోగులతో జరిగిన మాటా మంతి కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఉద్యోగుల ఎదుగుదల, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న సంస్కరణలు భవిష్యత్ పరిణామాలకు బాటలు వేస్తాయని ఆయన పేర్కొన్నారు. "ప్రమోషన్ ఇంటికి పండుగ వాతావరణం తెస్తుంది. అదే పండుగ ప్రజలకు అందించే సేవల్లో కనిపించాలి" అని ఆయన ఉద్యోగులను ఉత్సాహ పరిచారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ,

2 లో..

### నంద్యాల, గుంతకల్లు మధ్య

## పగటి పూట రైళ్లు నడపండి

- ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ ను కలుపుతూ కొత్త రైలు మార్గం చేపట్టండి
- పార్లమెంట్ లో గళ్లమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటి పూట రైళ్లు నడపాలని, నంద్యాల నుంచి బేతంచెర్ల మీదుగా ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్ ను కలుపుతూ కర్నూలు (దుపాడు) వరకు కొత్త రైలు మార్గం వేయాలని బుధవారం పార్లమెంట్ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గళమెత్తారు. నంద్యాల నుండి గుంతకల్లు వైపు నాలుగు రైళ్లు ఉన్నాయని, ఆ రైళ్ల రాకపోకలు ప్రజలకు అనుగుణంగా లేవన్నారు. అర్ధరాత్రి

2 లో..



## దిల్లీఎన్సీఆర్ రక్షణకు దేశీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ సిద్ధం

దాడులను అడ్డుకునేందుకు రూపొందించిన ఈ వ్యవస్థ, రాజధానిపై బహుస్థాయి వైమానిక రక్షణను మరింత బలపరచనుంది. ఈ ఇండిజినస్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ శత్రు విమానాలు, డ్రోన్లు, లోయిటరింగ్ మ్యూనిషన్స్, క్రూయిజ్ మిసైళ్లను ఖచ్చితంగా గుర్తించి, వాటిని వెంటనే అడ్డుకునే సామర్థ్యం కలిగి ఉందని రక్షణ వర్గాలు తెలిపాయి. అత్యాధునిక సెన్సర్లు, రాడార్లు, ప్రతిచర్య వ్యవస్థలను సమన్వయంతో నడిపేలా డీఆర్డీఓ ఈ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఈ కొత్త ఆయుధ వ్యవస్థను దేశ రాజధానిలో ఇప్పటికే ఉన్న ఎయిర్ డిఫెన్స్ నెట్వర్క్తో అనుసంధానించనున్నారు. దీని ద్వారా రియల్ టైమ్లో శత్రు కదలికలను గుర్తించడం, ట్రాకింగ్ చేయడం, వెంటనే ప్రతిచర్య ఇవ్వగలిగే సామర్థ్యం పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. రాజధాని వాయు రక్షణ వ్యవస్థ గతంలో ఎన్నడూ లేని స్థాయిలో బలోపేతం అవుతుందని నిపుణుల అభిప్రాయం. దేశీయ సాంకేతికతతో రూపొందించిన ఈ రక్షణ స్వావలంబన దిశగా భారత్ వేస్తున్న మరో కీలక అడుగుగా పరిగణించబడుతోంది. లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఈ నిర్ణయం, జాతీయ భద్రతా మౌలిక సదుపాయాలకు భారీ బలం చేకూర్చనుంది.

## నిద్రిస్తున్న తల్లిదండ్రుల మధ్య నలిగి.. శిశువు మృతి

సంతానమైన కుమారుడు సూఫియాన్ను సద్దాం, అస్మా తమ మధ్యలో పడుకోబెట్టారు. అయితే నిద్రలో వారు అటూఇటూ కదలడంతో వారి మధ్య ఉన్న పసి బాలుడు నలిగిపోయాడు. ఊపిరాడకపోవడంతో మరణించాడు. ఆదివారం తెల్లవారుజామున అచేనతంగా ఉన్న కుమారుడ్ని చూసి తల్లి అస్మా ఆందోళన చెందింది. వెంటనే హాస్పిటల్కు తరలించగా ఆ శిశువు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో హాస్పిటల్ వద్ద ఆ దంపతులు గొడవపడ్డారు. మరోవైపు పుట్టినప్పటి నుంచి శిశువు బలహీనంగా ఉండటంతోపాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నట్లు బంధువులు తెలిపారు. 26 రోజుల పసి బాలుడికి కామెర్ల వ్యాధి కూడా సోకినట్లు చెప్పారు. కాగా, నవజాత శిశువులను విడిగా పడుకోబెట్టాలని డాక్టర్లు సూచించారు. తల్లిదండ్రుల మధ్య పడుకోబెడితే ప్రమాదవశాత్తు ఊపిరాడక చనిపోయే అవకాశాలు ఎక్కువని అన్నారు. శిశువు మరణం గురించి తమ దృష్టికి వచ్చినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

## పార్లమెంటులో అమిత్ షా-రాహుల్ మధ్య ఘర్షణ

ఖచ్చితంగా గుర్తించడం లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరుగుతోందని తెలిపారు. అయితే ప్రతిపక్షాలు దీనిపైనా అభ్యంతరాలు వ్యక్తం చేయడం విచిత్రమని వ్యాఖ్యానించారు. "మీరు గెలిస్తే జాబితాలు సరైనవే అంటారు. మీరు ఓడితే అవి తప్పుగా ఉన్నాయంటారు. ఇది ద్వంద్వ వైఖరి" అని ఎగతాళి చేశారు. రాహుల్ గాంధీ ఇటీవల ఓటర్ల జాబితా అవకతవకలపై చేసిన మీడియా సమావేశాలు, 'ఓటు చోరీ' ని హైడ్రోజన్ బాంబుతో పోల్చడం వంటి వ్యాఖ్యలపై అమిత్ షా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా అపవాదం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజల్లో భ్రమలు సృష్టించే ప్రయత్నమని షా అభిప్రాయపడ్డారు. వాగ్వాదం తారాస్థాయికి చేరిన సమయంలో అమిత్ షా పరోక్షంగా నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబాలను ఉద్దేశిస్తూ "కొన్ని కుటుంబాలు తరతరాలుగా ఓటు దొంగలు" అని విమర్శించారు. ఈ వ్యాఖ్యలతో సభలో ఉద్రిక్తత మరింత పెరిగింది. పలువురు సభ్యులు ఆగ్రహంతో స్పందించగా, సభ తాత్కాలికంగా కోలాహలంతో నిండిపోయింది.

## పార్టీ నాయకత్వం నుంచి వ్యక్తిగత శ్రద్ధ ప్రదర్శన



అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నాయకత్వం నుంచి ఈ తరహా వ్యక్తిగత శ్రద్ధ నేతలతో పాటు కార్యకర్తలకు కూడా ఎంతో మద్దతు ఇస్తుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జమలపూర్ణమ్మ పార్టీ కార్యకలాపాల్లో నిరంతరం చురుకైన పాత్ర పోషించిన నేతగా గుర్తింపు పొందిన నేపథ్యంలో, ఆమె ఆరోగ్యం పై జగన్ చూపిన శ్రద్ధ స్థానిక నాయకులు, కార్యకర్తల్లో హర్షం కలిగించింది.

# ఆర్థిక ప్రగతిపై సమగ్ర సమీక్ష




అమలు దశలను కూడా సీఎం సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, డేటా లేక్, వివిధ ఐటీ అప్లికేషన్లపై అధికారుల నుంచి ప్రజెంటేషన్లు పొందారు. ప్రజలు సమర్పించే అర్జీలు, ఫిర్యాదులు వేగంగా పరిష్కారమవ్వాలని, శాఖాధిపతులు బాధ్యతతో వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పురోగతి, వాటి ప్రభావం గురించి కూడా సమావేశంలో విశ్లేషణ జరిగింది. బడ్జెట్ వినియోగం, ప్రాజెక్టుల అమలు వేగం, పౌరులకు చేరే లబ్ధి వంటి అంశాలపై స్పష్టమైన రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసేందుకు సమిష్టిగా పనిచేయాలని ఆయన అధికారులను ప్రేరేపించారు.

## నంద్యాల, గుంతకల్లు మధ్య పగటి పూట రైళ్లు నడపండి

12:55, 1:30, 2:20, రాత్రి 8:20కి ఒక రైలు ఉందని, రోజువారీ రైలు ప్రయాణికులు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులకు, సామాన్యులకు సైతం ఏమాత్రం ఉపయోగంగా లేవన్నారు. పగటిపూట రైలు నడిపేలా చూడాలని పార్లమెంట్ లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ ను బైరెడ్డి కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే నంద్యాల నుంచి కర్నూలు కు కొత్త రైలు మార్గం ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో రెండవ ప్రశ్నగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం నంద్యాల నుండి డోన్ మీదుగా కర్నూలుకు రైలు మార్గం దాదాపు 130 కిలోమీటర్ల దూరం ఉందని, నంద్యాల నుండి వయా బేతంచెర్ల మీదగా ఓర్వకల్లు పారిశ్రామిక హాబ్ ను కలుపుతూ (దుపాడు ) కర్నూలు వరకు కొత్త రైలు మార్గం నిర్మిస్తే 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ఈ కొత్త రైలుకు 2023 లోనే డి పి ఆర్ నమోదు చేసి, వాస్తవానికి మంజూరు దశలో ఉందని, ఈ సమస్య పరిష్కారం చేసి కొత్త రైలు మార్గం వేయాలని పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీవైష్టవ్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఓర్వకల్లును పారిశ్రామిక హాబ్గా ప్రకటించి అవసరమైన నిధులు, భూమి కేటాయించిందని, డీపీఆర్ కు నిధుల కేటాయింపు చేసి నంద్యాల నుంచి వయా బేతంచెర్ల మీదుగా కర్నూలుకు కొత్త రైలు మార్గం పూర్తి చేయాలని పార్లమెంట్ లో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు.

## ప్రమోషన్ల ఆనందం ప్రజల సేవల్లో కనిపించాలి




"ఒక ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా ఉద్యోగుల సాధకబాధకాలు నాకు తెలుసు. అందుకే పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా మార్చాం. గతంలో ప్రతి పోస్టింగ్కు, ప్రతి ప్రమోషన్కు రేటు కార్డు ఉండేది. కానీ మా పాలనలో సీనియారిటీ, సిన్సియారిటీకి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చాం" అని పేర్కొన్నారు. ఏడాదిన్నర పాలనలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఎన్నడూ లేని విధంగా 10 వేల మందికి పైగా పదోన్నతులు కల్పించామని తెలిపారు. "నేను పాదర్శకతతో వ్యవహరిస్తా కానీ మీరు తప్పు చేయొద్దు" అని పవన్ కళ్యాణ్ ఉద్యోగులకు సూచించారు. ప్రజలకు సేవలందించడంలో నిష్పక్షపాతంగా, నిబద్ధతతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఉద్యోగుల భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అలాగే పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పెండింగ్లో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. తన మంత్రిత్వ బాధ్యతలో తీసుకున్న నిర్ణయాల గురించి మాట్లాడుతూ, "పంచాయతీరాజ్ శాఖను ఎంచుకోవడానికి కారణం పల్లెల అభివృద్ధి. పల్లెలు బాగుంటే దేశం బాగుంటుంది. అనుభవం ఉన్న అధికారుల పర్యవేక్షణతో నేను ముందుకు సాగుతున్నాను. శశిభూషణ్ కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి నిబద్ధతతో పనిచేసే అధికారులు నాకు వెన్నుదన్నుగా ఉన్నారు" అన్నారు. పదోన్నతుల వ్యవహారంపై పవన్ కళ్యాణ్ పారదర్శకతను వివరిస్తూ, "ఎంతో మంది ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సులు ఇచ్చారు. కానీ అర్హత ఉన్నవారికి మాత్రమే ఆమోదం ఇచ్చాం. న్యాయం, ప్రక్రియ, అర్హత ఇవే మా ప్రమాణాలు" అని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడితే ఉద్యోగుల ఆకాంక్షలు సాకారమవుతాయని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. "ఈ రోజు 10 వేల మందికి పైగా ఉద్యోగులకు ఇవ్వబడిన ప్రమోషన్లు చరిత్రాత్మకం. మేము చూపిన పాదర్శకతను మీరు ప్రజలకు అందించే సేవల్లో చూపాలి. గ్రామాల్లో అభివృద్ధి, పారదర్శకత, ప్రజల నమ్మకం ఇవే మన భవిష్యత్తు" అని అన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో పారదర్శక పాలనకు ఇది నాంది కాగలదని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల ఉద్యమాల ఆత్మస్ఫూర్తికి న్యాయం చేస్తాం

**- ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం**

**- ఓయూ అభివృద్ధికి 1,000 కోట్లు ం మాస్టర్ ప్లాన్కు క్యూఆర్ కోడ్ విడుదల**

**- విద్యలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలకే తెలంగాణ ప్రభుత్వ కట్టుబాటు**

**- అంతర్జాతీయ ప్రమాణాలతో ఓయూను తిరిగి ప్రపంచ పటంపై నిలపాలన్న సీఎం సంకల్పం**



మన గళం, హైదరాబాద్ : ఉద్యమాల గర్వకేతనంలా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని మరోసారి తన వైభవశిఖరాలకు చేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశమైన ముఖ్యమంత్రి, ఉద్యమకాలంలో ఓయూ–కేయూ విద్యార్థులు ఆశించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి 1,000 కోట్లు మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను విడుదల చేశారు. ఓయూ అభివృద్ధి మాస్టర్ ప్లాన్, డిజైన్లను విద్యార్థుల సూచనల కోసం రూపొందించిన క్యూఆర్ కోడ్ రూపంలో విడుదల చేసి, విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. 108 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశంలో 7వ స్థానంలో, దక్షిణ భారతదేశంలో 3వ స్థానం దక్కించుకున్న గౌరవాన్ని గుర్తుచేసిన సీఎం, "అభిమానంతో, గౌరవంతో ఓయూకి వచ్చా. ఇదే వేదిక నుండి భవిష్యత్తు ప్రణాళికలను రచిస్తున్నాం. ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్న సంకల్పం నాది" అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమమే కాక, ఎన్నో సామాజిక సమస్యల పరిష్కారానికి విద్యార్థులే దారిచూపారని ఆయన అభిప్రాయపడ్డారు. "విద్య ఒక్కటే మనిషి జీవితాన్ని మార్చగలదు. ఆత్మవిశ్వాసం పెంచుతుంది. తల్లిదండ్రుల గర్వానికి కారణమవుతుంది. సమస్యలు ఎదురైనప్పటికీ నిలబడి పోరాడండి. మీలోనే రేపటి నాయకత్వం ఉంది. ప్రపంచాన్ని నడిపే శక్తి మీకు ఉందని నిరూపించండి" అని సీఎం యువతను ప్రోత్సహించారు.

యూనివర్సిటీల్లో వివక్షను తొలగించేందుకు, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'ను చేపట్టినట్లు సీఎం తెలిపారు. "విద్యలో పెట్టే ఖర్చు భవిష్యత్తులో పెట్టుబడి. నైపుణ్యం, పరిశోధన, జ్ఞానం ఇవే భవిష్యత్తు పోటీ ప్రపంచానికి ఆయుధాలు" అని చెప్పారు.

యూనివర్సిటీల్లో నియామకాల్లో రాజకీయ జోక్యానికి చోటు ఉండదని సీఎం స్పష్టం చేశారు. "పైరవీలు, జోక్యాలు అస్సలు సహించం. పిల్లల భవిష్యత్తుతో ఎవరు ఆటలాడితే వారు ఇక్కడ ఉండరు. స్వతంత్రంగా, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోండి" అని హెచ్చరించారు. సామాజిక న్యాయం అంశాలపై మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న వర్గీకరణ సమస్యను పరిష్కరించిన రాష్ట్రం తెలంగాణేనని సీఎం పేర్కొన్నారు. బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య–ఉద్యోగ గణన పూర్తి చేసి, 2026 జనగణనలో కేంద్రం చేర్చేలా ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. "బలహీన వర్గాలు, రైతులు, మహిళలు నిండుమనసుతో ఆశీర్వదించేందుకే నేను ఇక్కడ ఉన్నా. చరిత్రలో నిలిచే కార్యాలు చేయాలన్న సంకల్పంతో పని చేస్తున్నా" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అద్దలూరి లక్ష్మణ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.చిన్నారెడ్డి, సలహాదారులు కేశవరావు, వేమ నరేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మి, వైస్ చాన్సలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆశ్లేష బలి సర్పశాంతి పూజలు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలులోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం ఆశ్లేష బలి సర్పశాంతి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆశ్లేష నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఆశ్లేష బలి సర్పశాంతి పూజల్లో పాల్గొన్న భక్తులు హోమాలు చేశారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా మాతృమండలి సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

## 11న రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు ఎంపిక

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర పురుషుల బాక్సింగ్ పోటీల కొరకు జిల్లాలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షులు సురేష్ గౌడ్, చైర్మన్ పి విజయ్ కుమార్ సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. కర్నూల్ లోని అవుట్ డోర్ స్టేడియం లో ఈనెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి బాక్సింగ్ ఎంపిక పోటీని నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ పోటీలలో19 నుంచి 40 సంవత్సరాల లోపు, 2006 సంవత్సరానికి ముందుగా జన్మించిన వ్యక్తులు ఈ పోటీల్లో అర్హులని తెలిపారు. జిల్లా స్థాయి లో ఎంపికైన బాక్సింగ్ క్రీడాకారులు డిసెంబర్ 13, 14 వరకు విజయవాడలోని లయోల కాలేజీలో నిర్వహించే సీనియర్ బాక్సింగ్ రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని వివరించారు. ఆసక్తిగల జిల్లా బాక్సర్స్ ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనాలని సూచించారు. వివరాలకు నిర్వహ కార్యదర్శి జగదీష్ ను 9063012013 సంప్రదించాలన్నారు.

## ఇందిరాగాంధీ నగర్ లో కోటి సంతకాల సేకరణ



మనగళం, కర్నూలు సిటీ : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కర్నూలు నగర పరిధిలోని ఇందిరాగాంధీ నగర్ లో బుధవారం వైసీపీ శ్రేణులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి హాజరయ్యారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మునెమ్మ, మల్లి, శేఖర్, రాధికమ్మ, వాహిదా, రాజేష్ , మౌలాలి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : మొక్కజొన్న జిల్లాలో 20వేల ఎకరాలకు పైగా పంట సాగయిందని, గిట్టుబాటు ధర కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ధర్నాకు జి సింగవరం సర్పంచ్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అధిక వర్షాలు తుఫాను కారణంగా పంట పెట్టుబడి పెరిగిందని, సుమారుగా ఎకరాకు రూ. 25 వేల నుండి రూ. 30 వేల వరకు ఖర్చు వస్తుందన్నారు. అయితే కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యాపారస్తులు అత్యంత తక్కువ ధరకు కేవలం రూ.1,300 నుండి రూ. 1,500 వరకు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం మద్దతు ధర రూ. 2,450 ప్రకటించిందే తప్పా ఎక్కడ అమలు చేయడం లేదని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు



కేంద్రం ఏర్పాటు చేసి మద్దతు ధర రైతులకు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ సిరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, రైతులు వీరన్న, నరేంద్ర, టి వెంకటేశ్వర్లు, బి సోమన్న, శ్రీనివాసులు, కాజపీరా తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

- ప్రజకు అవగాహన కల్పించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని, ఇందు కోసం రూపొందించిన వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుచేసి ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలనకు వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం నిర్వహణపై బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, విద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్, డీఆర్డీఏ తదితర శాఖల జిల్లా అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి వంద రోజుల జాతీయ ప్రచారంలో మూడు దశల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. నవంబర్ 27 నుండి ప్రారంభమై వచ్చే ఏడాది మార్చి 8 వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు. మొదటి దశ నవంబర్ 27 నుండి డిసెంబర్ 31 వరకు విద్యాసంస్థలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, అన్ని సంక్షేమ వసతి గృహాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ, కౌన్సిలింగ్, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించాలని సూచించారు. అన్ని ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో, వసతి గృహాల్లో బాల్యవివాహాలకు సంబంధించిన పోస్టర్లను ప్రదర్శించాలని కలెక్టర్ డీఇఓ, ఆర్ ఐ ఓ లను ఆదేశించారు. విద్యార్థుల్లో డ్రాప్ అవుట్ రేటు తగ్గించడం కూడా బాల్య వివాహాల నిర్మూలన లో కీలకం అని,




ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో ఒక మహిళా నోడల్ ఆఫీసర్ ను నియమించాలని, విద్యార్థినులకు వివాహం చేస్తున్నట్లయితే, ఆ సమాచారాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈవోను ఆదేశించారు. రెండవ దశ లో జనవరి 1 నుండి జనవరి 31 వరకు మసీదులు, చర్చిలు, దేవాలయాలకు సంబంధించిన మత పెద్దలు, నాయకులకు, వివాహాలు నిర్వహించే వారికి ప్రత్యేక అవగాహన కలిగించాలని, 18 ఏళ్లు నిండని బాలికకు వివాహం జరిపితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించాలని కలెక్టర్ ఆదేశించారు. మూడవ దశలో ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి మార్చి 8 వ తేదీ వరకు గ్రామీణ స్థాయిలో అంగన్వాడి టీచర్లు, సచివాలయ సిబ్బంది, మహిళా పొదుపు సంఘాల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని, ఇంటింటా ప్రచారం, సమావేశాలు, మానవ హారాలు, గ్రామ సభల్లో ప్రత్యేక చర్చలు జరపాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను గురించి వివరించాలన్నారు. జిల్లాలో కృష్ణగిరి, దేవనకొండ, ఎమ్మిగనూరు రూరల్ ప్రాంతాల్లో టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని, వాటిని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మెడికల్ అధికారులను, తహసీల్దార్లను ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబ–సామాజిక ప్రభావాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. సమీక్ష అనంతరం బాల్య వివాహాల నిర్మూలన కోసం వంద రోజుల ప్రచారానికి సంబంధించిన ప్రత్యేక ప్రతిజ్ఞ చేసి, ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్, అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు బాల్య వివాహాల నిర్మూలనపై సంతకం కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఐసిడిఎస్ పిడి విజయ, డిటిసి శాంతకుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు జుబేదా బేగం, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు అండగా ఉంటాం

- సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలి - సమస్యల పరిష్కారానికిప్రతి మూడు నెలలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల : విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా రాణించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో 66వ అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఛైర్మన్ గడుపూటి నారాయణ స్వామి, ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రయిజ్ ఫాతిమా, డిఆర్డిఎ పీడీ శ్రీధర్ రెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కళ్యాణి, జిల్లా నైపుణ్య అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సాధారణ ప్రజానీకం – విభిన్న ప్రతిభావంతులు అనే తారతమ్యం లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరు సమాన అవకాశాలతో ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. డిసెంబరు 3న సీఎం చంద్రబాబు విభిన్న ప్రతిభావంతుల శ్రేయస్సు కోసం 'ఇంద్రధనస్సు' పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. విభిన్న ప్రతిభావంతులలో అపారమైన ప్రతిభ ఉందని, దాన్ని సరైన దారిలో వినియోగించుకుంటే జీవితంలో మరింత ఎత్తులకు చేరుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. విద్యాపరమైనా, క్రీడాపరమైనా వారికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్న ఫలితంగా అంధుల క్రికెట్ టోర్నమెంట్లలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారని తెలిపారు. ఈ స్థాయికి తీసుకొచ్చేందుకు పాత్ర వహించిన తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ భర్తీ, రెగ్యులర్ నియామకాల్లో వారికి ప్రాధాన్యం కల్పించాలన్న విజ్ఞప్తిపై పరిశీలన జరుగుతుందని చెప్పారు. భవిత కేంద్రాలకు వచ్చే చిన్నారుల తల్లిదండ్రులకు నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రైవేట్ కంపనీలు నిర్వహించే జాబ్ మేళాల్లో విభిన్న ప్రతిభావంతులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఉద్యోగుల్లో బదిలీల విషయంలో పారదర్శకత పాటిస్తామని, సర్టిఫికెట్ పున'మూల్యాంకన కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరచూ రావాల్సి వస్తున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి మూడు నెలలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించి, అందులో వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే విన్న ప్రతిభావంతుల సమస్యలను కూడా ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత శాఖ సిబ్బంది పిజిఆర్ఎస్ వద్దే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ సచివాలయాలకు వెళ్లే విభిన్న ప్రతిభావంతులకు వేగంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఉద్యోగిగా పనిచేస్తున్న వారికి ఫీల్డ్ సర్వే బాధ్యతల నుంచి మినహాయింపు కల్పించే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం 'హౌస్ ఫర్ ఆల్' పథకాన్ని ప్రారంభించిందని, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ భూమిలో కేటాయించిన 450 ప్లాట్ల సమస్యను త్వరితంగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రత్యేక సెలవులు, ప్రత్యేక వాష్‌రూమ్స్, ర్యాంపులు ఏర్పాటు వంటి అంశాలపై కూడా త్వరిత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఛైర్మన్ గడుపూటి నారాయణ స్వామి మాట్లాడుతూ సీఎం ప్రారంభించిన 'ఇంద్రధనస్సు' పథకంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, టిడ్కో గృహాల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయింపు, సబ్సిడీ రుణాలు, ఎంపిటిసి/జడ్పిటిసి పదవుల్లో రిజర్వేషన్, ప్రతి జిల్లాలో దివ్యాంగ భవన్ ఏర్పాటు వంటి వరాలు ఉన్నట్లు తెలిపారు. నెలకు రు.6,000 పెన్షన్, డయాలసిస్ పేషంట్లకు రు.10,000, మంచానికే పరిమితమైన వారికి రు. 15,000 మొదటి తేదీన అందజేస్తున్నట్లు




వివరించారు. తదనంతరం విభిన్న ప్రతిభావంతుల సంఘాల నాయకులు మస్తాన్ వలి, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీ ఓబులేసు, సుబుల్ బాషా, రమణయ్య, బాలసుబ్బయ్య, గంగాధర్, నాగన్న, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, రామకిషోర్, మరియా దాస్, సుధాకర్, జహీరుద్దీన్, గురుమూర్తి, రంగస్వామి, డా.గ్రేస్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమం ముగింపులో ఉత్తమ సేవలు అందించిన విభిన్న ప్రతిభావంతుల ఉద్యోగులను మొమెంటో, శాలువాలతో కలెక్టర్, ఛైర్మన్ సత్కరించారు. అనంతరం రాష్ట్ర ఛైర్మన్‌ను విభిన్న ప్రతిభావంతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. నవజీవన్ చెవిటి పిల్లల సంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.

## కర్నూలు జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్రం విడిపోయిన తర్వాత జిల్లాల పునర్విభజన జరిగిన జిల్లాల్లో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ఒక ప్రకటనలో కోరారు. 2014లో ఆగస్టు 15వ తేదీన కర్నూల్ నడిబొడ్డున ఉన్న ఎస్ఏపీ క్యాంపు గ్రౌండ్ సాక్షిగా ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఈ జిల్లా అభివృద్ధి నా ధ్యేయమని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేస్తానని స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా ఇచ్చిన వాగ్దానం నేటికీ నెరవేరలేదన్నారు. రాష్ట్రంలోనే మొదటి మున్సిపాలిటీగా ఏర్పడిన ఆదోనికి రెండవ ముంబాయి పేరు ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో ఒక్కొక్క పరిశ్రమ మూతపడుతున్నప్పటికీ వాటి నివారణ కోసం పాలక పార్టీలు ఏ మాత్రం ప్రయత్నం చేయలేదని విమర్శించారు. తల మీదనే తుంగభద్ర నది ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్న రైతాంగం, గ్రామీణ ప్రజలకు తాగు, సాగునీటి కొరత ఉందంటే దానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం పరిశ్రమల ఏర్పాటు కోసం పాలక పార్టీల ప్రజాప్రతినిధులు తాము అధికారంలో ఉన్నప్పుడైనా ఈ ప్రాంతం అభివృద్ధి కోసం నిధులు తీసుకొని వద్దామనే ఆలోచన ఆవగింజంత కూడా లేకపోవడంతో ఈ ప్రాంతం వెనకబడడానికి ప్రధాన కారణమనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. కర్నూలు జిల్లా అభివృద్ధి కోసం ఈ జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించడం కోసం సాగు, తాగు నీటి కోసం సీపీఎం అనేక దఫాలుగా పాదయాత్రలు చేసి పాలకవర్గాలపైన ఒత్తిడి తీసుకుని వచ్చిందని గుర్తు చేశారు. ఆ వత్తిడి ఫలితంగా ప్రభుత్వాలు కొంత కదిలిక వచ్చినప్పటికీ వారికి చిత్తశుద్ధి లేకపోవడంతో ఆ సమస్యలన్నీ అలాగనే మిగిలిపోయాయని తెలిపారు. 2005, 2008, 2023, 2025, సంవత్సరాలలో జిల్లావ్యాప్తంగా పాదయాత్రలు, జీప్ జాతాల పేరుతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీపీఎం ఉద్యమాలు చేసిందని, రాబోయే కాలంలో ఉద్యమాలు చేపడుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కోడుమూరులో సిపిఐ ఆధ్వర్యంలో రైతుల ధర్నా




మన గళం కోడుమూరు: అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఒక్కో ఎకరానికి 50వేల పంట నష్టపరిహారాన్ని రైతులకు ఇవ్వాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతుల డిమాండ్ చేశారు. బుధవారం కోట్ల సర్కిల్లో సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి రాజు అధ్యక్షతన రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీసీఐ ద్వారా పత్తి పంటను క్వింటాలుకు 12 వేల రూపాయలకు చొప్పున కొనుగోలు చేయాలని కోరారు. పత్తి పంటకు సీసీఐ పెట్టిన నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్లో నష్టపైన రైతులను ఆదుకోవాలని అలాగే రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వల్ల రైతులు పంటలు పండగ తీవ్రంగా నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయారని కాబట్టి బ్యాంకుల్లో రైతులను తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రాజు డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి వైపు ప్రదర్శిస్తున్న కూటమి ప్రభుత్వంపై రైతులు తిరగబడక ముందే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు, ఆటో యూనియన్ నాయకులు మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు



ముంబై డిసెంబర్ 10 మన,గళం, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమావేశం ముందు పెట్టుబడిదారులు జాగ్రత్త ధోరణి అవలంబించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ చివరికి సెన్సెక్స్ 275 పాయింట్లు పడిపోయి 84,391 వద్ద, నిఫ్టీ 81 పాయింట్లు నష్టపోయి 25,758 వద్ద స్థిరపడింది. ఈ రోజంతా మార్కెట్‌లో అమ్మకాలు ఎక్కువగా కన్జ్యూమర్ డ్యూరబుల్స్ మరియు ఐటీ రంగాల షేర్లలో నమోదయ్యాయి. టాటా స్టీల్, సన్ ఫార్మా వంటి కొన్ని స్టాక్స్ లాభాలను నమోదు చేసినప్పటికీ, ఎటర్నల్, ట్రెంట్, భారతీ ఎయిర్‌టెల్ వంటి కంపెనీల షేర్లు గణనీయంగా పడిపోయాయి. దీంతో సూచీలు రోజంతా ఒడిదుడుకులకు లోనయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ మరియు స్మాల్‌క్యాప్ సూచీలు కూడా బలహీనంగా ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 1.12% తగ్గిందినిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 0.90% తగ్గిందిరంగాలవారీగా పరిశీలిస్తే, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, పీఎస్‌యూ బ్యాంకుల షేర్లు నష్టపోగా, మెటల్ మరియు మీడియా రంగాల షేర్లు స్వల్ప లాభాలను నమోదు చేశాయి. మార్కెట్ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, నిఫ్టీ 26,000 స్థాయిని సుస్థిరంగా దాటితేనే కొత్త దిశలో వెళ్లే అవకాశం ఉందని, 25,700 కిందికి జారిపోతే 25,500 వరకు పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల దృష్టి యూఎస్ ఫెడ్ సమావేశంపైనే ఉంది. వడ్డీ రేట్లపై 2026లో మార్పులు వస్తాయా లేదా అన్న ఉత్కంఠ మార్కెట్ ధోరణిపై ప్రభావం చూపుతోంది.


## మద్దిలేటి స్వామి ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమావేశం ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ నియోజక వర్గంలోని బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం సమీపంలోనే కొండలలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఈవో శ్రీ రామాంజనేయులు దేవాదాయ శాఖ సూపరింటెండెంట్ సతీష్ తదిరులు డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆలయ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈ భేటీలో దేవస్థానం అభివృద్ధి పనులు, ప్రత్యేకంగా కల్యాణ మండప నిర్మాణం మరియు అనుసంధానిత సదుపాయాల బలోపేతం వంటి అంశాలను వివరంగా ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. ఆలయానికి మరింత సౌకర్యాలు అందించేందుకు అవసరమైన తదుపరి చర్యలపై కూడా అధికారులు ఎమ్మెల్యే గారితో సవివరంగా చర్చించారు.

## ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



మనగళం, కర్నూలు సిటీ : స్థానిక బి. క్యాంపు నందు గల క్లస్టర్ యూనివర్సిటీలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచం లో పౌర, రాజకీయ, హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒప్పందం పై అవగాహన కల్పించడానికి 1948 నుంచి ఏటా డిసెంబర్ 10 న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. మానవ హక్కులు స్వేచ్ఛ, స్వతంత్రాలకు సంబంధించిన అంశమని తెలిపారు. ఈ ఏడాది మా హక్కులు మన భవిష్యత్ అనే నినాదం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరామచంద్రరావు వ్యక్తులకు మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు మానవ హక్కుల కమిషన్ ను ఎలా సంప్రదించాలి, అక్కడ ఎలా న్యాయం పొందాలో విద్యార్థులకు వివరించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పై పెట్టిన వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణులైన క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థులు, రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థులకు జడ్జి చేతుల మీదగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి,ప్రొఫెసర్స్ ఎల్లా కృష్ణ, సవితారెడ్డి, మల్ రెడ్డి నాగార్జున్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడుమూరులో సిపిఐ ఆధ్వర్యంలో రైతుల ధర్నా

- చంద్రబాబు మొండి వైఖరి వీడాలి పేదలకు విద్యా, వైద్యాన్ని దూరం చేసి చరిత్రహీనుడిగా మిగిలిపోవద్దు





మన గళం కోడుమూరు: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేయాలన్న మొండివైఖరిని ముఖ్యమంత్రి చంద్రబాబు వీడాలని వైఎస్ఆర్‌సీపీ నేతలు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్ సూచించారు. పేదలకు వైద్యం, వైద్య విద్యను దూరం చేసి చరిత్రహీనుడిగా మిగిలిపోవద్దని వారు హితవు పలికారు. కోడుమూరు నియోజకవర్గం లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాలు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నియోజవర్గంలో సేకరించిన 60 వేల సంతకాల పత్రాలను ఇవాళ కోడుమూరు నుంచి భారీ ప్రదర్శనగా ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ..ప్రభుత్వమే దళారీగా మారిపోయి వైద్య సేవలు, వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం.. విలువైన సంపదను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతుండటం దుర్మార్గమన్నారు. అన్ని సదుపాయాలు, అనుమతులతో సిద్ధంగా ఉన్న ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలను సంతలో సరుకులు, పప్పు బెల్లాల మాదిరిగా చంద్రబాబు సర్కారు తెగనమ్మడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వ కక్షపూరిత విధానాలను తీవ్రంగా నిరసిస్తూ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోడుమూరు నియోజకవర్గంలో ప్రజలు స్వచ్ఛందంగా కోటి సంతకాల సేకరణలో పాల్గొని తమ మద్దతు తెలిపారని చెప్పారు. అన్ని మండలాలు, పంచాయతీల్లో కోటి సంతకాల సేకరణ చేపట్టామని, ఈ ప్రజా ఉద్యమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తూ సంతకాలు చేశారని తెలిపారు. ఇది తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు, ప్రభుత్వ వైద్య రంగాన్ని పరిరక్షించుకునేందుకు తలపెట్టిన ప్రజా ఉద్యమంగా వారు అభివర్ణించారు. అక్టోబరు 10న ప్రారంభమైన కోటి సంతకాల సేకరణ గత రెండు నెలలుగా రచ్చబండ కార్యక్రమం ద్వారా ఉధృతంగా సాగిందని పేర్కొన్నారు. ఈ నెల 15 నాటికి జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాలను ర్యాలీగా తరలించనున్నామని, ఈ నెల 17న పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ పెద్దలు ఈ కోటి సంతకాలను గవర్నర్‌కు అందిస్తారని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు, కర్నూలు నియోజకవర్గ పరిశీలకులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, జడ్పిటిసి రఘునాథ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లాయర్ ప్రభాకర్, వైసిపి మండల అధ్యక్షులు రమేష్ నాయుడు, కృష్ణారెడ్డి, , వైసిపి ఎస్ఎస్సి సెల్ అధ్యక్షులు సురేష్, ఎంపిటిసి శీను, ఉప సర్పంచ్ మాధులు, లింగన్న, సోమన్న, హనుమంతు, రాఘవేంద్ర, కరుణ, పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన దేశాయు మాధవరావు... నందవరం డిసెంబర్ 10

మన గళం న్యూస్ నందవరం మండల పరిధిలోని సంజీవపురం పెద్దకొత్తిలి పంచాయతీ లో క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయు మాధవరావు చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించడం జరిగింది చేతుల మీదుగా దేశాయ్ మాధవరావు మాట్లాడుతూ ఈ గవర్నమెంట్ కి ముఖ్యంగా 40 టీంలు రావడం చాలా సంతోషంగా ఉందని 40 టీములు పాల్గొన్న ఇందులో గెలిచిన వారికి రెండో బహుమతులు అందించడం జరుగుతుందని మొదటి బహుమతి రెండు బహుమతులు అందించడం జరుగుతుందని రెండు టీం లో ఆడటానికి వచ్చినవారు ఎంపీర్ నిర్ణయమే తుది నిర్ణయం కాబట్టి ఎవరు కూడా అల్లర్లు సృష్టించకుండా బాగా ఆడి బహుమతులు గెలుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవపురం టిడిపి నాయకులు మరియు నందవరం టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## మానవ హక్కులు: పుస్తకాల పదాలు కాదు ప్రజాస్వామ్య ప్రాణవాయువు

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న వస్తుంది. కానీ ఈ రోజు అనేది గత ఘోర అన్యాయాల్ని జ్ఞాపకం చేసుకోవడానికో, పుస్తకాలలో ఉన్న అద్భుతమైన మాటలను చదవడానికో మాత్రమే కాదు. ఇది ప్రతి మనిషి జీవిత హక్కు, స్వేచ్ఛ, గౌరవం అనే విలువలు ఎందుకు ఆవశ్యకమో గుర్తు చేసే శక్తివంతమైన సందర్భం. మానవ హక్కులు ప్రభుత్వాలు ఇవ్వే బహుమతులు కాదు; అవి మనిషిగా పుట్టినప్పుడే కలిగే సహజ హక్కులు. ఈ సూత్రం కాలక్రమేణా బలపడుతున్నా, ప్రపంచమంతటా జరుగుతున్న సంఘటనలు మాత్రం ఈ విలువలపై మళ్ళీ మళ్ళీ ప్రశ్నలు లేవనెత్తుతూనే ఉన్నాయి.సమానత్వం, వివక్ష లేకపోవడం, అభివ్యక్తి స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కు ఇవన్నీ ప్రజాస్వామ్యానికి పునాది. కానీ ఈ పునాదులు ఎంత బలహీనంగా ఉంటాయో, సాధారణ ప్రజలకు న్యాయం చేరువ కావడంలో ఎంత అడ్డంకులు ఉంటాయో రోజూవారీ ఘటనల్లో మనం చూస్తూనే ఉన్నాం. పేదరికం, జాతివర్గమత వివక్షలు, లింగ అసమానత, వలస సమస్యలు, డిజిటల్ ప్రపంచంలో ప్రైవసీ ఉల్లంఘనలుడ ఈ కాలంలో మానవ హక్కులను దిగజార్చే సవాళ్లు కొత్త అమ్ములు తొడుగుతున్నాయి. మానవ హక్కుల ఉల్లంఘన ఒక దేశానికి పరిమితం కాదు; అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాధితుల మౌనంలో దాగి ఉన్న సత్యం. ఆ నిశ్శబ్దానికి స్వరం ఇవ్వడమే ఈ దినోత్సవం లక్ష్యం.సమాజ అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి కాదు ప్రతి మనిషి గౌరవ భావనను రక్షించే వ్యవస్థ. ప్రభుత్వాలు చట్టాలు చేయగలవు, రాజ్యాంగం హామీలు ఇవ్వగలదు, అంతర్జాతీయ సంస్థలు తీర్మానాలు పాస్ చేయగలవుకాని వాటిని జీవించే శక్తి ప్రజల నుంచే వస్తుంది. మానవ హక్కుల పరిరక్షణలో రాష్ట్రం కీలక భాగమనే సంగతిని ఖండించలేం. పోలీస్ వ్యవస్థ నుండి న్యాయవ్యవస్థ వరకు, విద్యా రంగం నుండి ఆరోగ్య రంగం వరకు ప్రతి స్థాయిలో హక్కుల గౌరవం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో బలపడుతుంది. అధికారానికి బాధ్యత, విధానాలకు పారదర్శకత, పాలనలో ప్రజల భాగస్వామ్యం ఇవన్నీ మానవ హక్కుల అసలైన రూపరేఖలు.అయితే మానవ హక్కుల భవిష్యత్తు ప్రభుత్వాల చేతుల్లో మాత్రమే ఉందని అనుకోవడం తప్పు. అది సమాజం కలిసొచ్చినప్పుడే సార్థకమవుతుంది. ప్రతి పౌరుడు తన పక్కవాడి హక్కును కాపాడినప్పుడే ఈ విలువలు బతుకుతాయి. పాఠశాలల్లో పిల్లలకు గౌరవం, వివక్ష లేని భావనలను నేర్పడం నుంచి, సోషల్ మీడియా యుగంలో ద్వేషపూరిత సమాచారాన్ని నిరోధించడం వరకు బాధ్యత ప్రతి ఒక్కరిది. హక్కులను మనం ఇతరులకు ఇచ్చే గిఫ్ట్‌లా భావించడం కాదు; వాటిని పరస్పరం రక్షించుకుంటూ ముందుకు తీసుకెళ్లే సంస్కృతి నిర్మించడమే నిజమైన మానవ హక్కుల పోరాటం. ఈ పోరాటం ఒక రోజు పండుగతో ముగిసేది కాదు. అది ప్రజాస్వామ్య శ్వాసలో ప్రతిరోజూ కొనసాగాల్సిన కర్తవ్యమే. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న వస్తుంది. కానీ ఈ రోజు అనేది గత ఘోర అన్యాయాల్ని జ్ఞాపకం చేసుకోవడానికో, పుస్తకాలలో ఉన్న అద్భుతమైన మాటలను చదవడానికో మాత్రమే కాదు. ఇది ప్రతి మనిషి జీవిత హక్కు, స్వేచ్ఛ, గౌరవం అనే విలువలు ఎందుకు ఆవశ్యకమో గుర్తు చేసే శక్తివంతమైన సందర్భం. మానవ హక్కులు ప్రభుత్వాలు ఇవ్వే బహుమతులు కాదు; అవి మనిషిగా పుట్టినప్పుడే కలిగే సహజ హక్కులు. ఈ సూత్రం కాలక్రమేణా బలపడుతున్నా, ప్రపంచమంతటా జరుగుతున్న సంఘటనలు మాత్రం ఈ విలువలపై మళ్ళీ మళ్ళీ ప్రశ్నలు లేవనెత్తుతూనే ఉన్నాయి.సమానత్వం, వివక్ష లేకపోవడం, అభివ్యక్తి స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కు ఇవన్నీ ప్రజాస్వామ్యానికి పునాది. కానీ ఈ పునాదులు ఎంత బలహీనంగా ఉంటాయో, సాధారణ ప్రజలకు న్యాయం చేరువ కావడంలో ఎంత అడ్డంకులు ఉంటాయో రోజూవారీ ఘటనల్లో మనం చూస్తూనే ఉన్నాం. పేదరికం, జాతివర్గమత వివక్షలు, లింగ అసమానత, వలస సమస్యలు, డిజిటల్ ప్రపంచంలో ప్రైవసీ ఉల్లంఘనలుడ ఈ కాలంలో మానవ హక్కులను దిగజార్చే సవాళ్లు కొత్త అమ్ములు తొడుగుతున్నాయి. మానవ హక్కుల ఉల్లంఘన ఒక దేశానికి పరిమితం కాదు; అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాధితుల మౌనంలో దాగి ఉన్న సత్యం. ఆ నిశ్శబ్దానికి స్వరం ఇవ్వడమే ఈ దినోత్సవం లక్ష్యం.సమాజ అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి కాదు ప్రతి మనిషి గౌరవ భావనను రక్షించే వ్యవస్థ. ప్రభుత్వాలు చట్టాలు చేయగలవు, రాజ్యాంగం హామీలు ఇవ్వగలదు, అంతర్జాతీయ సంస్థలు తీర్మానాలు పాస్ చేయగలవుకాని వాటిని జీవించే శక్తి ప్రజల నుంచే వస్తుంది. మానవ హక్కుల పరిరక్షణలో రాష్ట్రం కీలక భాగమనే సంగతిని ఖండించలేం. పోలీస్ వ్యవస్థ నుండి న్యాయవ్యవస్థ వరకు, విద్యా రంగం నుండి ఆరోగ్య రంగం వరకు ప్రతి స్థాయిలో హక్కుల గౌరవం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో బలపడుతుంది. అధికారానికి బాధ్యత, విధానాలకు పారదర్శకత, పాలనలో ప్రజల భాగస్వామ్యం ఇవన్నీ మానవ హక్కుల అసలైన రూపరేఖలు.అయితే మానవ హక్కుల భవిష్యత్తు ప్రభుత్వాల చేతుల్లో మాత్రమే ఉందని అనుకోవడం తప్పు. అది సమాజం కలిసొచ్చినప్పుడే సార్థకమవుతుంది. ప్రతి పౌరుడు తన పక్కవాడి హక్కును కాపాడినప్పుడే ఈ విలువలు బతుకుతాయి. పాఠశాలల్లో పిల్లలకు గౌరవం, వివక్ష లేని భావనలను నేర్పడం నుంచి, సోషల్ మీడియా యుగంలో ద్వేషపూరిత సమాచారాన్ని నిరోధించడం వరకు బాధ్యత ప్రతి ఒక్కరిది. హక్కులను మనం ఇతరులకు ఇచ్చే గిఫ్ట్‌లా భావించడం కాదు; వాటిని పరస్పరం రక్షించుకుంటూ ముందుకు తీసుకెళ్లే సంస్కృతి నిర్మించడమే నిజమైన మానవ హక్కుల పోరాటం. ఈ పోరాటం ఒక రోజు పండుగతో ముగిసేది కాదు. అది ప్రజాస్వామ్య శ్వాసలో ప్రతిరోజూ కొనసాగాల్సిన కర్తవ్యమే.

# మద్రసా ఫౌండేషన్ కు1 లక్ష విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే కోట్ల

మన గళండోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామ సమీపంలో నూర్‌ఉల్‌ఇస్లాం మద్రసా ఫౌండేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.మద్రసా నిర్వహణ, విద్యా సదుపాయాల అభివృద్ధి మరియు విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉపయోగించుకునే విధంగా ఎమ్మెల్యే గారు 1 లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ప్రాంతంలోని మైనారిటీ విద్యా పురోగతికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాటలనందించారు.కార్యక్రమంలో చివరగా మద్రసా ఇమామ్ ప్రత్యేకదువానిర్వహించారు.ప్రాంత ప్రజల అభివృద్ధి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, సమాజంలో శాంతిసౌభ్రాత్రులు నెలకొనాలని, అలాగే విరాళం అందించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి అల్లాహ్ మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు, మరింత సేవ చేస్తూ ఉండే శక్తిని ప్రసాదించాలని దుఆ చేశారు.



# బాల్య వివాహ ముక్త్ భారత్

- బాల్యవివాహాల అరికట్టాల్సిన బాధ్యత మన అందరిదీ
- డోన్ మీూూ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్న ప్రియదర్శిని మరియు డోన్ శంషాద్ బేగం



మన గళండోన్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం డోన్ పట్టణంలో లిబాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా డోన్ =&దీ గెస్ట్ హౌస్ నందు డివిజనల్ స్థాయి అధికారులతో డోన్ మీూూ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నేతృత్వంలో బాల్య వివాహాల నిర్మూలన పై సమావేశానికి హాజరై ఐనటువంటి ప్రతి డిపార్ట్‌మెంట్ వారు దీష్ఠుశ్రీఖు ఎఅఋుష్ట వీబన్ష్ట దీష్ఠుతీఫ్ష్ట కార్యక్రమం పై ప్రతి యెక్క అధికారి భాధ్యత నిర్వహించాలి అన్నారు. =ఋూ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఐష్ట్రశీఅవ ఋూూ శ్రీనివాస మాట్లాడుతు లైంగిక నేరాలనుంచి ఆన్‌లైన్ మోసాల గురించి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. మరియు కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారిణి స్వప్న ప్రియదర్శిని బాల్య వివాహ రహిత భారతదేశం గురించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు వివాహం చేయడం వలన చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. నిరక్షరాసులైన మహిళలకు అలాగే 8 నుండి 10వ తరగతి మధ్య చదువు ఆపేసిన పిల్లల తల్లిదండ్రులకు బాల్య వివాహం చెయ్యడం వల్ల కలిగే అనర్థాల పైన అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి గ్రామం లో అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే గ్రామంలో గ్రామ స్థాయి బాల్య వివాహాల నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలను తప్పకుండా ఏర్పాటుచేసి ప్రతినెల వాటిని నిర్వహించి బాల్యవివాహాలు లేని పట్టణంగా చేయాల్సిన బాధ్యత అందరి అధికారులపై ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీనీ ప్రతినెల 1వ శుక్రవారం మరియు 3వ శుక్రవారం గ్రామలలో మహిళా సంరక్షణ కార్యదర్శి నిర్వహించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి , పోలీస్ హెల్ప్ లైన్100 కి, ఉమెన్ హెల్ప్ లైన్181 నంబర్లకు కాల్ చేసి చెప్పవచ్చు అన్నారు. చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో . డోన్ మీూూ ముఖ్య అతిధి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ఒక ప్రణాళిక ద్వారా ముందడుగు వెయ్యాలని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా బాలికల చదువుకు కృషి చేయాలని తెలిపారు. కిషోర్ బాలికలతో గ్రూపులను తయారుచేసి బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహనను పెంచాలని తెలిపారు. బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా చాలా వరకు బాల్య వివాహాలు తగ్గుతాయని తెలిపారు. అనంతరం అధికారులతో బాల్య వివాహలు లేని జిల్లాగా మార్చడం కోసం ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐష్ట్రశీఅవ జఋూూ షంషాద్ బేగం మరియు×జఋూ ాబజూవతీజఅంశీతీ లు శోభా రాణి , రాధమ్మ , అరుణ, పరమేశ్వరి,శకుంతల, పాల్గొన్నారు.



# అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి : ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో డోన్ నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి నిర్వహించారు.ప్రాంత అభివృద్ధి పనుల అమలు లోపాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, పనుల పురోగతిలో కనిపిస్తున్న ఆలస్యాలపై ఎమ్మెల్యే వెల్లడించిన ఆగ్రహం నేపథ్యంలో, అధికారులు విధుల్లో బాధ్యతా రహితంగా వ్యవహరిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అధికారులు ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను సీరియస్‌గా తీసుకుని, పనులను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు హెచ్చరిక జారీ చేశారు. ప్రజా సేవలో నిర్లక్ష్యం అస్సలు సహించబోమని ఎమ్మెల్యే చెప్పారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజావ్యతిరేకత

మనగళం, కల్లూరు అర్బన్ : కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పాణ్యం నియోజవకర్గం ప్రజల నుంచి సేకరించిన 60 వేల సంతాకాల పత్రాలను బొలేరో వాహనంలో నంద్యాలకు కాటసాని జెండా ఊపి పంపారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, ప్రస్తుత సీఎం చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణమని విమర్శించారు.

# విద్యతో పేదరికం దూరం..నాగేంద్ర



మన గళం సంజామల : విద్యతో పేదరికం దూరం చేయొచ్చు అని అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చాకలి నాగేంద్ర అన్నారు. బుధవారం సంజామల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలను, పెన్నులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలని అన్నారు. పదవ తరగతి తొలిమెట్టని తొలిమెట్టు లో విజయం సాధిస్తూ అలానే కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు షబ్బీర్ హుస్సేన్ ,ఉపాధ్యాయులు పరమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు లేని మనిషి బానిసతో సమానం

– సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్.

మనగళం, నంద్యాల : మనిషి స్వతంత్రంగా జీవించేందుకు హక్కులు అనివార్యమని, హక్కులు లేని మనిషి బానిసలా ఉన్నట్లేనని సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్ పేర్కొన్నారు. యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో నంద్యాల లో అయ్యలూరు ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రతి వ్యక్తి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న పారిస్‌లో సభ్య దేశాలంతా ఓ కీలక ఒప్పందంపై సంతకం చేసినట్లు గుర్తుచేశారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నామన్నారు. మన దేశానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ హన్సా జీవరాజ్ మెహతా సహా వివిధ దేశాల మేధావులు కలిసి మానవ హక్కుల సార్వజనీన ప్రకటనను రూపొందించారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం ఒక ముఖ్య అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ఐక్యరాజ్యసమితి అమలు చేస్తుండగా, ఈ సంవత్సరం "మానవ హక్కులు, మన రోజువారీ అవసరాలు" అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993లో ఆమోదించబడినదని, ఆ చట్టాన్ని 2006 లో సవరించి మార్పులు చేసినట్లు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించి ఇండియా మానవ హక్కుల కమిషన్ బాధ్యత వహిస్తున్నదని వివరించారు. మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యతగా వెల్లడించారు. కళాశాల చైర్మన్ వెంకట రామి రెడ్డి మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకోవడమే కాదు, వాటిని సద్వినియోగ పరుచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. హక్కుల గురించి తెలుసుకుంటేనే అన్యాయాన్ని ప్రశ్నించే తత్వం అలవడుతుందని తెలిపారు. తదుపరి






మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ప్రసంగ, వ్యాస రచన పోటీల విజేతలకు మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ హరి ప్రసాద్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి భాస్కర్ రావు, సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు పాల్గొన్నారు.

# మహిళ ఆత్మహత్యాయత్నం

– నంద్యాల పట్టణంలో సెల్ఫీ వీడియో కలకలం



మనగళం, నంద్యాల : నంద్యాల ఫరూక్ నగర్ కు చెందిన షమీం అనే మహిళ సెల్ఫీ వీడియో చేసి ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల ఫరూక్ నగర్ కు చెందిన షాబీర్ అనే వ్యక్తి గతంలో తప్పుడు కేసులో ఇరుక్కొని సబ్ జైల్ రిమాండ్ కు వెళ్లారు. సబ్ జైలులో ఉన్న షాబీర్ ను... తనకున్న రాజకీయ పలుకుబడితో విడిపిస్తానని నంద్యాల పట్టణం నబీ నగర్ కు చెందిన హుస్సేన్ అనే వ్యక్తి రూ. 5 లక్షలు తీసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత షాబీర్ సాధారణ బెయిల్ పై విడుదల అయ్యాడు. తాము ఇచ్చిన రూ. ఐదు లక్షలు వెనక్కి ఇవ్వాలని హుస్సేన్ ను బాధితులు కోరారు. అయితే తాను ఇవ్వనని తెగేసి చెప్పాడు. ఇదే విషయమై బాధితులు జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే వన్ టౌన్ పోలీసులు ఈ కేసు గురించి పట్టించుకోవడం లేదని బాధితురాలు ఆందోళన వ్యక్తం చేశారు. తనను అవమానించి తిట్టినట్లు బాధితురాలు ఆరోపించారు. ఈ అవమానం భరించలేక బాధితురాలు సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నానికి పాల్పడింది. బాధిత మహిళను చికిత్స నిమిత్తం స్థానికులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హుస్సేన్ అనే వ్యక్తి నుంచి ప్రాణాపాయం ఉందని, అతని నుంచి కాపాడి, తమ డబ్బులు తమకు ఇప్పించాలని బాధితురాలు వేడుకున్నారు.

# కోటి సంతకాల సేకరణలో బనగానపల్లె






మన గళం బనగానపల్లె బనగానపల్లె పట్టణ వైయస్సార్ పార్టీ కార్యాలయం నుండి జెండా ఊపి టాటా ఏస్ వాహనంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా బనగానపల్లె నియోజకవర్గం లోని 50,200 వేల ప్రతులను జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పాల్గొన్న బనగానపల్లె మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ బనగానపల్లె మండలం పార్టీ అధ్యక్షుడు సన్నల జనార్దన్ రెడ్డి కోయిలకుంట్ల మండలం పార్టీ కన్వీనర్ బివి నాగార్జున రెడ్డి వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాశ్ రెడ్డి వైయస్సార్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహీద్ హుస్సేన్ వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర విభజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి ఈశ్వర నాయక్ జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ బనగానపల్లె పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ఫైజ్ బనగానపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, కోయిలకుంట్ల మండల యువజన విభాగం అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు అనిల్ ఎర్రగుడి రామసుబ్బారెడ్డి భానుముక్కల సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ నీలి శ్రీనివాసులువార్డ్ మెంబర్ సూరి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు

# కేంద్ర మంత్రికి ఎంపీ బస్తిపాటి వినతి

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : మదాసి కురువ, మాదరి కురువ కులాలకు ఎస్సీ హోదా కల్పించి, తగిన కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి వీరేంద్ర కుమార్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, పార్లమెంటులోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి కుల పత్రాల అవకాశ్యత గురించి వివరించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ మదాసి కురువ, మాదరి కురువ కులాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల కోసం కురువ సంఘాలు ఎన్నో ఏళ్లుగా పోరాటలు చేస్తున్నాయని, ఎస్సీ హోదా లభించకపోవడంతో విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పొందడంలో ఇబ్బందులకు ఎదురుకుంటున్నారని మంత్రి దృష్టి కి తీసుకెళ్లానన్నారు. దీని పై స్పందించిన మంత్రి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# పంటల మార్పిడి సాగును ప్రోత్సహించాలి

- డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించండి
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



మనగళం, నంద్యాల : జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, భూమి ఆరోగ్య సంరక్షణ, ప్రకృతి వనరుల సుస్థిర వినియోగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా "ధర్తీ మాత బచావో అభియాన్" కార్యక్రమం ద్వారా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ధర్తీ మాత బచావో అభియాన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. ధనలక్ష్మి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు మట్టి ఆరోగ్యాన్ని కాపాడే శాస్త్రీయ పద్ధతుల వైపు రైతులు మళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రసాయనిక ఎరువుల అధిక వినియోగం మట్టి సారాన్ని హరింప చేయడమే కాకుండా, పంటల నాణ్యతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దశలవారీగా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గిస్తూ సహజ ఎరువులను ప్రోత్సహించాలన్నారు. ఈ పద్ధతుతో రైతులకు ఖర్చులు తగ్గించడమే కాకుండా, దీర్ఘకాలికంగా మెరుగైన దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈ విషయంపై రైతు సేవా కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిరంతరంగా నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం అత్యవసరమని పేర్కొంటూ, డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగుమందులు, ద్రవ ఎరువులు ఖచ్చితత్వంతో, తక్కువ సమయంలో, తక్కువ వ్యయంతో ప్రయోగించవచ్చని కలెక్టర్ అన్నారు. డ్రోన్ సేవలకు సంబంధించిన ప్రభుత్వ ప్రోత్సాహకాలు, శిక్షణలు, సబ్సిడీల వివరాలను ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా, మండల స్థాయిల్లో డ్రోన్ డెమో కార్యక్రమాల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి హార్డ్‌వర్క్‌తో పాటు స్మార్ట్‌వర్క్ కూడా ప్రదర్శించాలని, చేసిన పని క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించాలన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల స్థాయిలో ర్యాంకింగ్ విధానాన్ని అమలు చేసే అవకాశాలు ఉన్నందున, ప్రతి అధికారి తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు.

# ఆప్టా సీపీఎస్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : ఆప్టా సీపీఎస్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్నూలు జిల్లా నుండి కోడుడు మధుసూదన్ రెడ్డి ఎన్నికయ్యారు. మధు సూధన రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికచేయడం హర్సించ దగ్గ విషయమని ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం జి మెహదికి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి సేవాలాల్ నాయక్, నాయకులు మహమ్మద్ రఫీ, బాషా, ప్రసాద్, గోపాల్, వినోద్, మహేష్, నాగరాజు , లక్ష్మన్న, ప్రసాద్ రాజేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మధుసూదన్ రెడ్డి సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు వారు ప్రకటించారు.



# సేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

– నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ప్రజల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజల సంతృప్తి స్థాయి) పై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రాము నాయక్, సర్వే ఏడి రామ్మోహన్, పిజిఆర్ఎస్ ప్రత్యేకాధికారి ఉమామహేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజల నిజమైన అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఐవిఆర్ఎస్, వాట్సాప్ గవర్నర్స్, క్యూఆర్ కోడ్ వంటి మూడు విభిన్న మాధ్యమాల ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. రెవెన్యూ, రీ–సర్వే, పిజిఆర్ఎస్, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు చేరుతున్న సేవల నాణ్యతను ప్రభుత్వం క్రమం తప్పకుండా పరిశీలిస్తోందని వివరించారు. ప్రజలకు అందే సేవలపై ఎటువంటి లోపాలు లేకుండా, ఆలస్యం చేయకుండా, ప్రతి శాఖ అధికారి బాధ్యతతో



వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి థర్డ్ పార్టీ ధృవీకరణ కూడా జరుగుతోందని పేర్కొన్నారు. అనంతరం ప్రజా అభిప్రాయం సేకరణ కోసం రూపొందించిన ప్రశ్నావళిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి, అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 10.12.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలా వీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జున స్వామి వారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను నిర్వహించ బడుతుంది. తరువాత వీం భద్ర స్వామికి పంచా మృతాల తోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరి ద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.



# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 10.12.2025) ఉదయం సాక్షి గణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకట హర చవితి రోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి. ఈ ఉదయం సాక్షి గణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ, పలు ఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (10.12.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ( ఎ ' తి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



# మీషో ఘన ప్రవేశం




హైదరాబాద్ డిసెంబర్ 10 మన గళం : దేశంలోని ఈవ్యాపార రంగంలో కొత్త తరహా వ్యాపార విధానంతో వేగంగా ఎదిగిన మీషో కంపెనీ బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్‌లో విజృంభించింది. ప్రారంభ లిస్టింగ్ నుంచే అద్భుత స్పందన పొందిన ఈ సంస్థ షేర్లు ప్రారంభ పెట్టుబడిదారులకు తొలి రోజే భారీ లాభాలు అందించాయి. మార్కెట్ తెరిచిన వెంటనే సంస్థ షేర్లు దాదాపు నలభై ఆరు శాతం అధికంగా నమోదవడం పెట్టుబడిదారుల ఆనందాన్ని మరింత పెంచింది. మార్కెట్ ప్రారంభంలో సంస్థ షేర్లు బాంబే స్టాక్ మార్ట్‌లో నూట అరవై ఒకటి రూపాయల ఇరవై పైసలు, జాతీయ స్టాక్ మార్ట్‌లో నూట అరవై రెండు రూపాయల యాభై పైసలకు ప్రారంభమయ్యాయి. తర్వాతి గంటల్లో స్వల్ప తగ్గుదల కనిపించినా మళ్లీ పుంజుకుని ప్రతిఘంటా బలపడుతూ నూట డెబ్బై ఏడు రూపాయల దాకా చేరాయి. లిస్టింగ్ ధర కంటే దాదాపు అరవై రూపాయలు పెరగడం పెట్టుబడిదారులకు అదిరిపోయే లాభం అందించింది. ఈ సంస్థ సామాన్య వ్యాపారులు, ఇంటి దగ్గర నుంచి వ్యాపారం చేసేవారికి కొత్త అవకాశాలు సృష్టించడంతో దేశంలోని చిన్న వ్యాపార వర్గాల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇదే విశ్వాసం పెట్టుబడిదారుల్లో కూడా ప్రతిఫలించి ప్రారంభ పబ్లిక్ సమర్పణకు అద్భుత స్పందన లభించింది. మూడు రోజుల పాటు పెట్టుబడులకు తెరిచిన ఈ సమర్పణ ఎనభై ఒకటిన్నర రెట్లు అతిరేకంగా బిడ్లు తీసుకుంది. సంస్థ తుది కేటాయింపును ఎనిమిదో తేదీన పూర్తి చేసింది. ఈ సమర్పణ ద్వారా సంస్థ ఐదు వేల నలుబై రెండు కోట్ల రూపాయలకు పైగా సేకరించింది. ఇందులో ఎక్కువ భాగం కొత్త షేర్ల రూపంలో వచ్చినా కొంతభాగం అమ్మకాల హక్కుల రూపంలో కూడా సేకరించారు. ప్రారంభ పెట్టుబడిదారులకు లిస్టింగ్ రోజే వచ్చిన లాభాలు కంపెనీ వ్యాపార ప్రగతి, భవిష్యత్ విస్తరణలపై మార్కెట్లో ఉన్న విశ్వాసాన్ని స్పష్టంగా చాటి చెప్పాయి. దేశీయ ఈవ్యాపార రంగంలో పెద్ద కంపెనీలకు గట్టి పోటీగా ఎదుగుతున్న మీషో షేర్ లిస్టింగ్ తొలి రోజే మార్కెట్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యంగులు





మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలో విభిన్న ప్రతిభవంతుల 66వ అంతర్జాతీయ వార్షికోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు దివ్యంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లప్ప హాజరయ్యారు ముందుగా కోట్ల కూడాలిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి దివ్యంగులు పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విభిన్న ప్రతిభవంతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. గత ప్రభుత్వం దివ్యంగులకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దివ్యంగులకు బస్సులో ఉచిత ప్రయాణం,రాజధాని అమరావతి లో దివ్యంగుల భవనం, దివ్యంగుల కు వ్యాపారం చేసుకోవడానికి బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం,దివ్యంగుల ఫించన్ ఆరు వేలు ఇలా అన్ని రకాలుగా కూటమి ప్రభుత్వం దివ్యంగులకు అండగా ఉంటుందని దింతో కూటమి ప్రభుత్వానికి దివ్యంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో విభిన్నప్రతిభవంతుల కు కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యంగులకు బ్యాటరీ వాహనాలు ఇచ్చిందని దివ్యంగులకు ఉద్యోగాలలో కోట ఏర్పాటు చేసిందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని రకాలుగా దివ్యంగుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని ఆయనకు దివ్యంగులు ఋణపడి దివ్యాంగుల పాలిట కనిపియ్యని దేవుడు ఎక్కడున్నాడో కానీ ప్రత్యేకంగా కనిపించే దేవుడు సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు .గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దివ్యంగుల గొడు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి దివ్యంగులు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు గంగాధర్ నాయుడు,టీడీపీ నాయకులు బ్రిటీషు రాముడు,ఎల్లప్ప నాయుడు, ముడుమలగుర్తి మల్లేష్, బడేసా గౌడ్, రవి గౌడ్,శీలం కృష్ణ, జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కోడుమూరు మండల కమిటీ మండల అధ్యక్షుడు ఎం రాజశేఖర్, సోమేశ్వరి, రుబీనా తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు మద్దిలేటి, చనుగొండ్ల పద్మావతి, పుల్లన్న రంగయ్య, డీలర్ కృష్ణ, రవి, బలరాం, మునిస్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సి బెళగల్ మండల కార్యాలయాన్ని ముట్టడించిన మహిళలు

మన గళం సి బెళగల్: కర్నూలు జిల్లా సి బెళగల్ మండల కార్యాలయాన్ని మహిళలు ముట్టడించారు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న మహిళలు ఖాళీ బిందెలు తీసుకుని కార్యాలయం ముందు బైఠాయించి ధర్నాకు దిగారు ప్రాథమిక అవసరం అయినటువంటి త్రాగునీరు అవసరాలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు దాదాపు మూడు నెలలుగా త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సి బెళగల్ త్రాగునీటి సమస్యను తీర్చకపోతే మీ మందరము కర్నూలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ బాధలు చెప్పుకుంటామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- డార్మెటరీ, టాయిలెట్ లలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలి - కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





మనగళం, కర్నూలు సిటీ : ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కర్నూలు ఆర్టీసీ బస్ స్టాండ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లోని రిజర్వేషన్ కౌంటర్, టాయిలెట్స్, డార్మిటరీ, ఉచిత తాగు నీరు, షాపులు, హోటల్ లు, నిఘా, భద్రత విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. బస్ స్టాండ్ ఎంట్రన్స్ ప్రాంగణంలో పై కప్పు పెచ్చులు ఊడిపోవడాన్ని గమనించి, ప్రమాదాలు జరుగక ముందే త్వరితగతిన మరమ్మతులు చేపట్టి బాగు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. టాయిలెట్ లను పరిశీలిస్తూ మెయింటెనెన్స్ బాగుందని, అయినప్పటికీ మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర డార్మిటరీ నిర్వహణ సరిగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బస్ కండక్టర్ల కు సంబంధించిన ఎర్నింగ్ సెక్షన్ రికార్డు రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. బస్ స్టాండ్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, నీటిని తాగి చూశారు. తాగునీటి కేంద్రం వెనుకభాగం నుండి చెడు వాసన వస్తోందని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ఎంను ఆదేశించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ఉన్న షాపులు, హోటళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా షాపుల్లో అమ్ముతున్న వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు వంటి ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై గడువు తేదీలు ఉన్నాయో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు. గడువు ముగిసిన వస్తువులను అమ్మడం, అలాగే ఎంఆర్పీ ధర కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షాపు యజమానులను గట్టిగా హెచ్చరించారు. హోటల్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడే అల్పాహారం చేస్తున్న ప్రయాణికులతో మాట్లాడారు. "అల్పాహారం ఎలా ఉంది? రుచిగా ఉందా లేదా?" అని అడిగి ప్రయాణికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.. స్త్రీ శక్తి పథకం ప్రయోజనాలపై ప్రయాణికుల ప్రశంసలు : స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా ప్రజలకు ఏ విధంగా లాభం చేకూరుతుందో తెలుసుకునేందుకు కలెక్టర్ కర్నూలు - నంద్యాల సర్వీస్ బస్సులోకి ప్రవేశించి ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బస్సులో శుభ్రత, ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారా వంటి అంశాలపై కలెక్టర్ ప్రయాణికులను ఆరా తీశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మంచి లబ్ధి చేకూరుతోందని, బస్ స్టాండ్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని ప్రయాణికులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిపో మేనేజర్లు, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**- సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలి**
**- జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**





మనగళం, ఓర్వకల్లు : ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని, సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. బుధవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ సచివాలయాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా సచివాలయంలో మూమెంట్ రిజిస్టర్, హాజరు పట్టిక తదితర కార్యాలయ సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సేవల స్థాయి గురించి సిబ్బందితో ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరవ్వాలని జేసీ ఆదేశించారు. ప్రజలను సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సేవలకు సంబంధించి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని సూచించారు. అనంతరం సక్షం అంగన్వాడీ కేంద్రాన్ని జేసీ తనిఖీ చేశారు. అంగన్వాడీలో నిర్వహణ, పిల్లలకు అందుతున్న ఆహారం, పోషణ ప్రణాళికల అమలుపై ఆరా తీశారు. పోషణ యాప్‌లో నమోదు చేసిన వివరాలు, రికార్డులు, హాజరు సమాచారం, పంపిణీ ప్రక్రియను కూడా పరిశీలించారు. పిల్లలకు సరైన పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాలని, అంగన్వాడీ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచాలని, గర్భిణులకు టేక్ హోమ్ రేషన్‌ను సక్రమంగా, ఏ లోపాలు లేకుండా అందించాలని జాయింట్ కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

# కూటమి పాలనపై స్పష్టంగా ప్రజా వ్యతిరేకత

**- కోటి సంతకాల సేకరణకు.... సంపూర్ణ మద్దతు పలికారు**
**- 15వ తేదీన ప్రతులను గవర్నర్ కు అందజేస్తాం**
**- వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి**




మనగళం, నంద్యాల : కూటమి పాలనపై స్పష్టంగా ప్రజా వ్యతిరేకత ఉందని, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజలు ఇచ్చిన మద్దతు ఇందుకు సాక్షమని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సేకరించిన సంతకాలు ప్రతులు ఏడు నియోజకవర్గాలకు సంబంధించి పాణ్యం, నంద్యాల, డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల లో ప్రజల నుండి ఒక్కొక్క నియోజకవర్గానికి 60వేల సంతకాల బాక్సులను కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్టీ కార్యాలయానికి చేరవేయడం జరిగింది. నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డితో కలిసి ఆయన బాక్స్ లను పరిశీలించారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ ఓ ఉద్యమం లా చేపట్టామని, ప్రజలు సైతం మద్దతు పలికారన్నారు. ప్రజల నుంచి సేకరించిన ప్రతునలు ఈ నెల 15న గవర్నర్ కు అందజేస్తామన్నారు. కూటమి పెద్దలు మాయమాటలతో మభ్యపెట్టారనే విషయాన్ని ప్రజలు గుర్తించారని, త్వరలో గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైసీపీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ ఐదుగురు దిగ్గజాలకు ముగింపు




హైదరాబాద్ , డిసెంబర్ 10 , మనగళం,.ఐపీఎల్ 2026 కోసం సన్నాహాలు వేగవంతంగా సాగుతున్న వేళ, పలువురు స్టార్ ఆటగాళ్లు ఈ సీజన్ నుంచి టోర్నీకి దూరమవుతున్నట్టు ప్రకటించారు. డిసెంబర్ 16న అబుదాబిలో జరగబోయే మినీ వేలం ముందే ఈ ఐదుగురు దిగ్గజాల నిర్ణయం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. కొందరు ఇతర లీగ్‌లను ఎంచుకోగా, మరికొందరు రిటైర్మెంట్ తీసుకుని ఐపీఎల్ అధ్యాయానికి స్వస్తి పలికారు.ఇంగ్లండ్ ఆల్ రౌండర్ మోయిన్ అలీ ఈ సీజన్ నుండి ఐపీఎల్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. పాకిస్తాన్ లీగ్‌ను ఎంచుకున్నట్టు వెల్లడించిన ఆయన, కోల్‌కతా తరఫున ఆడిన మ్యాచ్‌లలో నిలకడగా ప్రదర్శించినప్పటికీ, ఈసారి భారత లీగ్‌కు నో చెప్పాడు.ఫాఫ్ డు ప్లెసిస్ కూడా ఇదే బాట పట్టాడు. ఎన్నేళ్లుగా ఐపీఎల్ తనకు అందించిన గుర్తింపుని కృతజ్ఞతగా గుర్తుచేసుకున్న ఫాఫ్, ఇకపై పీఎస్ఎల్‌పై దృష్టి పెట్టనున్నట్టు వెల్లడించాడు. చెన్నై, బెంగళూరు, ఢిల్లీ తరఫున అగ్రశ్రేణి ఆటను చూపిన రైట్ హ్యాండర్ నిర్ణయం అభిమానులను కదిలించింది.ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ కూడా వేలం జాబితా నుంచి తన పేరు తీసేశాడు. కారణం ప్రకటించకపోయినా, గత రెండేళ్లలో వచ్చిన చేసే కష్టాలు, ఫామ్‌లో వచ్చిన పడిపోవడం ఈ నిర్ణయానికి కారణమని భావిస్తున్నారు. అయినా కూడా ఐపీఎల్‌కు ఇచ్చిన సేవలు అభిమానుల హృదయాలలో చెరిగిపోని గుర్తుల్లా నిలిచేలా చేశాయి.కేకేఆర్ పవర్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ అయితే అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై పవర్ కోచ్‌గా కొలకతా కుటుంబంతో కొనసాగనున్నట్టు తెలిపాడు. అనేకసార్లు మ్యాచ్‌లను ఒంటరిగా మార్చిన అతని శక్తి ఐపీఎల్ చరిత్రలో ఎన్నటికీ మరవలేనిది.భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇప్పటికే టోర్నీకి గుడ్‌బై చెప్పాడు. దాదాపు 187 వికెట్లతో ఐపీఎల్‌లో అత్యుత్తమ బౌలర్లలో ఒకరిగా నిలిచిన అశ్విన్, చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషించిన ప్రతిభావంతుడు.ఐపీఎల్ 2026లో ఈ స్టార్‌ల లోపాన్ని అభిమానులు తప్పక అనుభూతి చెందనున్నారు.

# ఆర్‌సీబీ వేలం షార్ట్‌లిస్ట్ సిద్ధం

బెంగళూరు డిసెంబర్ 10 మనగళం, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈసారి మినీ వేలంకు ప్రత్యేక వ్యూహంతో అడుగుపెడుతోంది. గత సీజన్‌లో తొలి సారి కిరీటం దక్కించుకున్న జట్టు, కోర్‌ను అలాగే ఉంచి, చిన్నపాటి లోటుపాట్లను మాత్రమే భర్తీ చేయాలని నిర్ణయించుకుంది. కోహ్లీ, పాటిదార్, సాల్ట్, హాజిల్‌వుడ్‌లతో కూడిన 17 మంది ఆటగాళ్లను నిలబెట్టుకున్న ఆర్‌సీబీ, విడుదల చేసిన ఆటగాళ్ల స్థానంలో ఎనిమిది ఖాళీలను భర్తీ చేయడానికి దాదాపు పదహారు కోట్ల పైచిలుకు నిధిని సిద్ధంగా ఉంచింది. అందులో ముఖ్యంగా దృష్టిలో పెట్టుకున్న నలుగురు ఆటగాళ్లపై ఎంత ఖర్చైనా వెనుకాడబోమనే నిర్ణయానికి ఫ్రాంచైజీ వచ్చినట్టు తెలుస్తోంది.విదేశీ వేగం కీలకంజట్టులో హాజిల్‌వుడ్, తుషారాలు ఉన్నా, అనుభవంతో పాటు మిడిల్ ఓవర్లలో దూకుడు తీసుకొచ్చే బౌలర్ అవసరం ఉందని ఆర్‌సీబీ భావిస్తోంది. ఢిల్లీ విడుదల చేసిన నోర్జే ఈ పాత్రకు అచ్చొచ్చినట్లు కనిపిస్తున్నాడు. అతని వేగం, అగ్రెసివ్ స్వభావం బెంగళూరులోని ఫ్లాట్ పిచ్‌లపై ఫలితాలివ్వగలవని అంచనాలు. అలాగే గుజరాత్ విడుదల చేసిన కోయెట్జీ కూడా మంచి ఆప్షనే. మరోవైపు డెత్ ఓవర్లలో ముస్తాఫిజుర్‌ను తిరిగి తీసుకోవాలన్న ఆలోచన కూడా పూర్తిగా ఉన్నట్లు సమాచారం.మిడిల్ ఆర్డర్‌కు దేశీయ బలంటాప్ ఆర్డర్ బలంగా ఉన్నా, మిడిల్ ఆర్డర్‌లో స్పిన్‌ను ఎదుర్కొనే భారతీయ బ్యాటర్ అవసరం. ఈ నేపథ్యంలో కోల్కతా విడుదల చేసిన వెంకటేష్ అయ్యర్ ప్రధాన టార్గెట్‌గా నిలిచాడు. అతను ఎడమచేతి వాటం శక్తి, పేస్ బౌలింగ్, 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేయగల సత్తా ప్యాకేజీ. ఆయన కోసం ఆర్‌సీబీ భారీ పోటీకి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. బడ్జెట్‌కు జత కలిసే ఆటగాడిగా లోమ్రోర్ పేరూ పరిశీలనలో ఉంది.స్పిన్ విభాగానికి అధిక నాణ్యతే లక్ష్యంకృనాల్, సుయాష్ ఉన్నప్పటికీ, మిడిల్ ఓవర్లలో వికెట్లు తీసే బలం లోపించిందని ఫ్రాంచైజీ గుర్తించింది. అందుకే లక్నో విడుదల చేసిన బిష్ణోయ్ కోసం లక్షలేవో, కోట్లు కావొచ్చుకష్టపడతామనే నిర్ణయంలో ఉన్నారు. అదనంగా హసరంగా తిరిగి రావడం కూడా ఖాయం కాకపోయినా అవకాశాల జాబితాలోనే ఉంది.బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కవర్‌లివింగ్‌స్టోన్ లేకపోవడంతో మిడిల్ ఆర్డర్‌కు విదేశీ ఆల్‌రౌండర్ అవసరం తప్పనిసరి అయింది. డెల్హీ విడుదల చేసిన బ్రేస్‌వెల్ ఈ అవసరాన్ని బాగా నింపగలడని సీనియర్లు భావిస్తున్నారు. అతని ఎడమచేతి బ్యాటింగ్, ఆఫ్ స్పిన్ రెండూ జట్టుకు బలం చేకూర్చే అంశాలే.మొత్తం మీద ఆర్‌సీబీ ఈ వేలంలో ఖచ్చితమైన వ్యూహంతో బరిలోకి దిగి, ఛాంపియన్‌గా తిరిగి నిలబడేందుకు పునాది పటిష్టం చేసుకోవాలని చూస్తోంది.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.